రిజర్వేషన్ పొందే వరకు ఉద్యమిస్తాం

శంకర్‌పల్లి,అక్టోబర్ 18, ప్రభాతవార్త :
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై బీసీ నాయకులు చేస్తున్న రాష్ట్ర బంద్ శంకర్ పల్లి లో శనివారం విజయవంతమైంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందున ఆర్ కృష్ణయ్య, బిసి నాయకులు ఒకరోజు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ మేరకు శంకర్పల్లి మండలంలో అన్ని రాజకీయ పార్టీలి బందులో పాల్గొన్నాయి. దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బందుకు మద్దతు తెలిపారు.ఇదే స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమిస్తాము అని బీసీ నాయకులు గొంతెత్తి చాటారు. దామాషా పద్ధతిన మేము ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాలి అని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ పెంచితే అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా పోరాడి బీసీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాము అని రిజర్వేషన్ సాధించే వరకు ఈ ఉద్యమాన్ని విరమించబోమని హెచ్చరించారు.

బిసి బంద్ విజయ వంతం..

-బిసి సంఘాల నినాదాలతో మారుమ్రోగిన వికారాబాద్
-బైక్ ర్యాలీ అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన బిసి నాయకులు

బైక్ ర్యాలీ అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిసి సంఘాల నాయకులు

వికారాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త ః బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు వికారాబాద్‌లో బందు దిగ్విజయవంతం అయ్యింది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బీసీ సంఘాల నాయకులు, అఖిల పక్షం నాయకులు కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. వీరికి మద్దతుగా పట్టణంలోని వ్యాపారస్తులు సైతం స్వచ్ఛంధంగా బంద్ పాటించి దుకాణాలను మూసి వేశారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వికారాబాద్ బందుకు నాయకత్వం వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ మాట్లాడుతూ, 42 శాతం బీసీ రిజర్వేషన్ వచ్చే వరకు ఈడబ్ల్యూఎస్ రద్దు అయ్యే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేదే లేదని స్పష్టం చేశారు. బీసీ ద్రోహులు ఎవరో గుర్తించి ఉద్యమాన్ని ఉధృత్తం చేస్తామని అన్నారు. బంద్‌కు సహకరించిన వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, బీసీ సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బిజెపీ నాయకులు శివరాజు, వడ్ల నందు, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, లక్ష్మణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాండు ముదిరాజ్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు ఆనంద్, సీపీఐ నాయకులు గోపాల్ రెడ్డి,మహిపాల్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బిసి బంద్‌తో ఢిల్లీకి వెన్నులో వణుకు పుట్టించాలి

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.
-తుక్కుగూడ మహానీయులకు లక్ష్మారెడ్డి నివాళి.

మహేశ్వరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త : తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు సక్సెస్ అయ్యాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ చౌరస్తాలో చాకలి ఐలమ్మ సహా మహానీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు బీసీలకు రాజ్యాధికారం కల్పించేందుకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే... కేంద్ర బీజేపీ నాయకత్వం కుట్రలు చేస్తూ అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పాత్ర అనన్య సాధ్యమైనదని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. అదే తరహాలో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు సకల జనులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అభివృద్ధికి, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఇక్కడ ఓ మాట ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ... కుట్రలకు పాల్పడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. అంబేద్కర్ గారు, జ్యోతిరావు పూలే , చాకలి ఐలమ్మ , కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తామని కాంగ్రెస్ నేత కేఎల్ఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు, మహిళా నాయకురాళ్లు సహా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేడ్చల్‌లో బిసి బంద్ విజయవంతం

మేడ్చల్, అక్టోబర్ 18. ప్రభాతవార్త ః రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్‌లో భాగంగా చేపట్టిన బంద్ మేడ్చల్‌లో విజయవంతంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ రమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్,మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ , మాజీ కౌన్సిలర్లు చాపరాజు, స్వామి, కే.మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, నాయకులు మల్లేష్ గౌడ్, మధుకర్ యాదవ్, పోచయ్య, రామస్వామి ముదిరాజ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, బాల్ మల్లేష్, సంజీవరావు, సద్ది సంజీవరెడ్డి, ,పత్తి ఆంజనేయులు, రంజిత్, రామస్వామి, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ రాకేష్, నాగరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

మారున్న స్థానిక ఎన్నికల రిజర్వేషు ఆశావాహులకు చుక్కెదురు..

దుద్యాల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్లు మళ్ళీ మారే అవకాశం కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించింది. ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల అధికారులు నామినేషన్ ప్రక్రియ ు ప్రారంభించారు. 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో నామినేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం ఉన్న రిజర్వేష న్లు పలువురికి కలిసి రావడంతో పోటీకి సిద్ధమయ్యారు. కోర్టు విధించిన స్టేతో గ్రామాలలో ఎన్నికల సందడి తగ్గిపోయింది. అంతేకాకుండా ఆశావాహులకు చుక్కెదురైంది. మళ్లీ రిజర్వేషన్ల ు మార్చి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలో మళ్ళీ మారే అవకాశం కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలో కొందరికి కలిసి రాకపోవడంతో మళ్లీ ప్రకటించే రిజర్వేషన్లలో తమకు అ నుకూలంగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తమవుతున్నాయి. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం పట్ల బీసీ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీల ు రాజకీయంగా ఎదగకుండా అడ్డుకోవడానికి అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేయాలనే ప్రభుత్వ నిర్ణయంతో ఆశావాహులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం దుద్యాల్ మండల వ్యాప్తంగా ఉన్న 42 శాతం బీసీ రిజర్వేష న్లు తగ్గే అవకాశం కనిపిస్తున్నాయి. అందరి దృష్టి మళ్లీ రిజర్వేషన్లపై పడింది కొత్త రిజర్వేషన్ల అనంతరం ఎన్నికల షెడ్యూలు మళ్లీ విడుదల కా ున్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో వేడివేడిగా ఉన్న ఎన్నికల సందడి ఒక్కసారి చల్లబడిపోయింది.

బిసి బందు విజయవంతం

జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు,18 (ప్రభాతవార్త): జిల్లెడుచౌదర్ గూడ మండలంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ విజయవంతంగా ముగిసింది. తెలంగాణ జేఏసీ ఎస్సీ ఎస్ టి బి సి మైనారిటీ అన్ని కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల పిలుపుమేరకు బీసీ బంద్ నిర్వహించారు, బీసీ 42 శాతం రిజర్వేషన్ కోసం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం చౌదర్ గూడా బస్ స్టాండ్ లో మొదలుపెట్టి అక్కడి నుంచి రాస్తారోకోగా బిసి నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి పాఠశాల, వ్యాపార సముదాయాలు బందు నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇలాంటి ఉద్యమాలు మరెన్నో నిర్వహిస్తామని ఆయా పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా విభాగం ప్రధాన కార్యదర్శి ప్యాట జయశ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, బీజెపి మండల అధ్యక్షుడు ఎదిర రాజు, గిరిబాబు, బిసిసేనా చౌదర్ గూడా మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య, ఉపాధ్యక్షులు అమృతం, దామోదర్, పుర్రె రాజు ,, శ్రీకాంత్ ,బాలరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు భారీ సంఖ్యలో ధరఖాస్తులు

..రాత్రి వరకు కొనసాగిన ధరఖాస్తుల వెల్లువ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 18, ప్రభాతవార్త: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా చివరి రోజున మద్యం షాపుల(టెండర్ల)కోసంవేలాదిగ తరలివచ్చి ధరఖాస్తులు జిల్లాఎక్సైజ్ శాఖ అధికారులకు అందజేశారు. శనివారం రాత్రి 7గంటల వరకుభారీ సంఖ్యలో ధరఖాస్తులు సమర్పించేందుకు క్యూలో నిలబడి ఉన్నారు. అయితే రాత్రి వరకు ధరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శనివారం రాత్రి 7గంటల వరకు మాత్రం మేడ్చల్ యూనిట్‌లో 118షాపులకు గాను 4,500వరకు ధరఖాస్తులు, మల్కాజ్‌గిరి యూనిట్‌లో 88మద్యం షాపులకు గాను 4,700వరకు ధరఖాస్తులు అందినట్లు సంబంధిత జిల్లా ఆబ్కారి శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రతి ధరఖాస్తుకు రూ.3లక్షల రూపాయల డిడి చలాన్‌తో అధికారులకు వాటిని సమర్పించటం జరిగింది. క్యూలో ఉన్న వారు రాత్రి వరకు ధరఖాస్తులు సమర్పించుకోవటం జరుగుతుందన్నారు. రాత్రి వరకు మరిన్ని ధరఖాస్తుల సంఖ్య పెరుగుతుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆబ్కారి శాఖ సూపరిండెంట్లు ఫయూజుద్దీన్, నవీన్‌కుమార్‌లు పేర్కొన్నారు.

బిసిల రిజర్వేషన్లకు నిరంతర పోరాటం

శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ తరహాలో బిసిల రిజర్వేషన్ల సాధనకు పోరాటం చేస్తామని, సాధించే వరకు బిసిలుగా నిద్రపోము, వ్యతిరేకులను నిద్ర పోనివ్వమని,తెలంగాణ బిసి బంద్ విజయవంతం అయిందని రాష్ట్ర బిసి కార్మిక సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ బిసి బంద్ పిలుపు సందర్భంగా శామీర్‌పేట రాజీవ్‌రహదారి చౌరస్తా వద్ద బిసి సంఘం, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, ఎంఆర్‌పిఎస్ వివిధ పార్టీల నాయకులు పాల్గొని రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసి నిరసనలు వ్యక్తం చేస్తూ బిసిలకు న్యాయపరంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. శామీర్‌పేట మండల కేంద్రంలో వైఎస్ఆర్ చౌరస్తా నుంచి తెలంగాణ బిసి బంద్‌ను పాటిస్తూ షాపులను, ప్రభుత్వ పాఠశాలలను, బ్యాంకులను బిసి సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు ర్యాలీగ వెళ్లి బంద్ చేయించారు. ఆ తరువాత శామీర్‌పేట చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసి నిరసనలు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్ పాల్గొని బిసిలకు మద్దతు తెలిపి ఆటపాటతో అందరిని చైతన్యం చేశారు. బిసిలకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పలువురు పలు పార్టీల నాయకులు నినాదాలు చేస్తూ స్పష్టం చేశారు.హకీంపేట్ ఆర్టీసి డిపో నుంచి తెలంగాణ బిసి బంద్ సందర్భంగా ఒక్క ఆర్టీసి బస్సు కూడ బయటకు వెళ్లలేదు. శామీర్‌పేట రాజీవ్‌రహదారిన జరిగిన తెలంగాణ బిసి బంద్ రాస్తారోకోతో కొంత సేపు వాహనాల రాకపోకలు స్థంభించాయి. తెలంగాణ బిసి బంద్ ప్రశాంతంగ నిర్వహించారు.

తెలంగాణ బిసి బంద్‌లో భాగంగా వివిధ పార్టీల నాయకులు పాల్గొని రాస్తారోకో చేసి ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

బంద్ సందర్భంగా శామీర్‌పేట పోలీస్ సిఐ శ్రీనాథ్ పర్యవేక్షణలోపోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శామీర్‌పేట రాజీవ్‌రహదారిన జరిగిన రాస్తారోకో అనంతరం బిసిసంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర బిసి కార్మిక సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ గత 70ఏళ్ల నుంచి కూడ బిసిలు వెనకబడి ఉన్నారని, కొందరి వల్ల బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. స్వర్గీయ ఎన్టీర్ హయాంలోమాత్రంబిసిలకు గుర్తింపు లభించిందని ఆ తరువాత బిసిలు అంటే చులకనగా చూడటం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సాదన తరహాలో బిసిల రిజర్వేష్లన్లను సాధించుకోవటానికి బిసిలు ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమిళనాడు తరహాలో బిసి రిజర్వేషన్లను పెంచటానికిబిసిలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణలో 65 శాతంపైగా బిసిలు ఉన్నా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వటానికి ఎందుకు అడ్డంకులు అని అన్నారు.

బిసి రిజర్వేషన్లు సాధించుకునే వరకు నిద్రపోము, వ్యతిరేకులను నిద్రపోనివ్వమని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించ టానికి న్యాయం చేయటానికి చట్టబద్ధత కల్పించాలని డాక్టర్‌సిహెచ్ రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు.

జిల్లాఆర్టీఏమెంబర్ బి. జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసిలకు42శాతం ఇవ్వటానికి పార్ల మెంట్‌లో బిసిల రిజర్వేషన్ల బిల్లునుపెట్టాలని, తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం. మహేందర్ యాదవ్,జి. బాల్‌రాజ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై. శంకర్‌గౌడ్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి,జిల్లాబిజెపి నాయకురాలుఎం.రోజారాణిఅశోక్, డి.పవన్‌గౌడ్, శామీర్‌పేట సొసైటీవైస్‌చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఐలయ్య యాదవ్, మండలాల సిపిఐకార్య దర్శులు డిజి నరేంద్రప్రసాద్, టి. రాములు గౌడ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, వివిధ పార్టీల నాయకులు మామిండ్ల శ్రీనివాస్,ఎలమల్లేశ్,ఎస్.అశోక్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, నర్మదా, నర్సింగ్‌రావు, శ్రీకర్‌రెడ్డి, ఎండి అఫ్జల్‌ఖాన్, నర్సింహ్మ, పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, బిసి సంఘాలవారు పాల్గొన్నారు.. .మూడు చింతలపల్లి మండల కేంద్రంలో మున్సిపలల్ కాంగ్రెస్ అధ్యక్షులుడ ి.వెంకటేశ ఆధ్వర్యంలో బిసి బంద్ జరిగింది.దీ నిలో మేడ్చల్ఎంఎం సిచైర్మన్‌బి. నర్సింలు యాదవ్,పలువురునాయకులు పాల్గొన్నారు.

మొయినాబాద్ చౌరస్తాలో బిసిల ర్యాలీ

మొయినాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : బీసీలకు 42 శాతం వాటా దక్కాలంటు రాష్ట్రవ్యాప్తంగా బీసి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు అన్ని పార్టీలు, ఎం.ఆర్.పి.ఎస్ బంద్‌కు మద్దతుగా నిలిచారు, మొయినాబాద్ చౌరస్తాలో భారిగా అన్ని పార్టీలు ఏకమై బీసీలకు వారి వాట దక్కాలంటు బీసీ సంఘాలతో పాటు భారిగా మద్దతు తెలుపుతు బంద్ ఫర్ జస్టిస్ తో బీసి నిరసన ర్యాలీల్లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా బీసీల ఓట్లతో రాజ్యాకీయం చేస్తు, అంచెలంచెలుగా ఎదిగి ఈ రోజు మా వాటాకు సమానం కాకపోయిన యాభైశాతం పై ఉన్న బీసీలకు 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను కలిపిస్తుంటే, అడ్డుపడుతున్నవారికి భవిష్యత్‌లో రాజకీయంగా సమాధికడుతామంటు, వారికి రాజకీయ భవిష్యత్ ఉండబోదంటు నినాదులు ఇస్తు భారిగా ర్యాలి నిర్వహించారు, ఏళ్ల తరబడి బీసిలను రాజ్యాకీయంగా వాడుకుంటున్నారు, కాని ఏ ఒక్కరు బీసీల రాజకీయ ఎదుగుదలకు దోహదపడలేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు బీసీలకు స్థానిక ఎన్నికల్లో నలభై రెండు శాతం ఇస్తుంటే దాన్ని అడ్డుకోని కోర్టుల చుట్టు తిరుగుతున్న వర్గాలను హెచ్చరించారు, బీసీలతో పెట్టుకున్నవారంతా రాజకీయంగా ఎదగలేరని గుర్తుచేశారు, మేము ఈడబ్లూఎస్ రిజర్వేషన్‌లకు అడ్డుపడ్డామా మా వాట కోసం ఎందాకైనా పోరాటం చేస్తామని, తెలంగాణలో బీసీలు మరో తెలంగాణ పోరాటాన్ని తలపించేలా ఉద్యమిస్తామని, బీసిలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో సమాన వాట దకేదాక పోరాటం ఆపేదిలేదన్నారు, ఈ కార్యాక్రమంలో ఎం.ఆర్.పిఎస్, నాయకులు బీసి సంఘాలు, అన్నిపార్టీలు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, బీసి యువ నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు,

వైద్యం వికటించి గర్భిణీ మృతి

మంచాల సెప్టెంబరు 18 ప్రభాతవార్త : మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన పంతంగి మానస (25) 7 నెలల గర్భిణీ వైద్యం వికటించి మృతి చెందిన ఘటన మంచాల పిఎస్ పరిధిలో జరిగింది.ప్రతినెల కానీ ఈ నెల కూడా వైద్య పరీక్షల కోసం మంచాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా ఎలాంటి పరీక్షలు చేయకుండానే ఇంజక్షన్ ఇవ్వడంతో కళ్ళు తిరిగి పడిపోయింది. పరిస్థితి చేజారింది అన్న విషయం తెలుసుకున్న డాక్టర్ మన్వీత గర్భిణి మానసని ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వెంటనే ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతున్న మానస శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ఉస్మానియా హాస్పత్రిలో మృతి చెందింది.మృతురాలికి 3 సంవత్సరాల కొడుకు ఉన్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు,పలు సంఘాలు,మాజీ ప్రజా ప్రతినిధులు మంచాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు రోడ్డు పైన బైఠాయించారు.బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఆర్డిఓ డిఎంహెచ్వో వెంటనే రావాలని డిమాండ్ చేశారు.

తాండూరులో బిసి బంద్ విజయవంతం .!

-- బంద్‌లో పాల్గొన్న అఖిలపక్ష పార్టీల నేతలు
-- మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

బంద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

-- భారీగా తరలివచ్చిన రాజకీయ, కుల సంఘాల నాయకులు

తాండూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త : తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ జేఏసీ ఆద్వర్యంలో చేపట్టిన బీసీ బంద్ తాండూరులో విజయవంతంగా ముగిసింది. బీసీ జేఏసి నాయకులు కందుకూరి రాజ్‌కుమార్, ఈడిగి శ్రీనివాస్‌గౌడ్ ఆద్వర్యంలో చేపట్టిన బీసీ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సిపిఐ. సిపిఎతో పాటు పలు రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి బీసీ బంద్‌కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ బీసీ రిజర్వేషన్‌లను అమలు చేయాలంటూ అనుకూలంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. మరోవైపు బంద్‌కు వ్యాపార, వాణిజ్య సంఘాలు కూడా సంపూర్ణ మద్దతు తెలిపారు. బంద్ సందర్భంగా ఆర్జీసి బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. వ్యాపారులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయడంతో పట్టణం పూర్తిగా బోసిపోయింది. ఈ సందర్భంగా పట్టణంలోని భద్రేశ్వర చౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సిపిఐ.సిపిఎం, పలు రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు రిజర్వేషన్‌లు కల్పిచాలన్నది న్యాయమైన హక్కు అని, బీసీ రిజర్వేషన్‌ల సాధనకు ఇకముందు కూడ సంపూర్ణ మద్దతు ఉంటుదని ఆయా పార్టీల నేతలు ప్రకటించారు. బీసీలు కూడా అందరు ఐక్యంగా ఉండి రిజర్వేషన్‌లను సాధించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవిగౌడ్, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్‌లు రాజుగౌడ్, మురళీకృష్ణగౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్, టీజేఎస్ కన్వీనర్ సోమశేఖర్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, పట్లోళ్ల నర్సింలు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, ఆయా పార్టీల నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, బీసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో బిసి బంద్ విజయవంతం

వివిధపార్టీల నాయకులు,ఎంఆర్‌పిఎస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 18, ప్రభాతవార్తజిల్లాలో తెలంగాణ బిసి బంద్ విజయవంతం అయింది. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసి బస్సులు అన్ని కూడ డిపోలకే పరిమితం అయి బయటకు వెళ్లలేదు.ప్రైవేట్‌పాఠశాలలు ముందస్తుగా బంద్‌ను పాటించాయి. ప్రభుత్వ పాఠశాలలను చాలా చోట్ల బిసి సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు వెళ్లి చాలా చోట్ల పాఠశాలలను బంద్ చేయించారు. షాపులను, బ్యాంకులను, ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయాలని బిసి సంఘాల వారు, వివిధ పార్టీల వారు ర్యాలీలు నిర్వహించి బంద్ చేయించారు. జిల్లాలో కొన్ని చోట్ల బిసి సంఘాల నాయకులతో పాటు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ పార్టీల వారు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, పలువురు బిసి బంద్‌లో పాల్గొన్నారు. మరి కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రేమ పాల్గొన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనంటూ పలువురు నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ బిసి బంద్‌ను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లాలో తెలంగాణ బిసి బంద్ ప్రశాంతంగ విజయవంతంగా జరిగిందని, ఇక ముందు కూడ బిసిలు అంత ఐక్యతతో ఉండి రిజర్వేషన్లు సాధించుకునేందుకు కార్యచరణలు చేపట్టాల్సి ఉందని పలువురు నాయకులు సలహాలు, సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే ఆర్టీసి బస్సులు పూర్తిగ డిపోల నుంచి బయటకు రాకపోవటంతో దీపావళి పండుగకు వెళ్లె ప్రజలు మాత్రం కొంత వరకు ఇబ్బందులు పడ్డారు.

గంజాయి మొక్కలను సాగు చ

బస్తీ బాటలో విద్యుత్ అధికారులు..

బస్తీ బాటలో పాల్గొన్న అధికారులు

జీడిమెట్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో సమస్యల తలెత్తకుండా ముందస్తు చర్యలో భాగంగా విద్యుత్ అధికారులు బస్తీబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం జీడిమెట్ల ఏడిఈ ప్రేమ్ కుమార్, ఏఈ ప్రసన్న ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి డిసిపి ఆఫీస్, హెచ్ఎంటి సొసైటీ వివిధ ప్రాంతాలలో ప్రధాన విద్యుత్ సరఫరా లైలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేశారు. అనంతరం ఏడీఈ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈదురు గాలులకు, వర్షానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ బస్తీ బాటలో భాగంగా చెకింగ్ నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని అన్నారు.

శబరిమలకు తరలివెళ్లిన అయ్యప్ప స్వాములు

మణికొండ శివాలయం నుంచి శబరిమల కొండకు పాదయాత్రగా బయలు దేరి వెళ్తున్న అయ్యప్ప స్వాములు.

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : గురుస్వామి రాజుగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మణికొండ నుంచి శబరిమలకు తరళి వెళ్లారు. దేవాలయంలో గురుస్వాముల సమక్షంలో ఇరుముడులు కట్టుకొని పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్వాములు చేసిన అయ్యప్ప నామ శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, నాయకులు బుద్ధోళు శ్రీరాములు, మధుసూదన్‌రెడ్డి, అరవింద్, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, శివానందరెడ్డి, రామిరెడ్డి, ఇందిరా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌డి స్టూడెంట్‌ను అభినందించిన మంద క్రిష్ణ మాదిగ

పిహెచ్‌డి స్టూడెంట్‌ను అభినందిస్తున్న మంద క్రిష్ణ మాదిగ

అడ్డగుట్ట, అక్టోబర్ 18 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి ప్రవేశ పరీక్షలో 10వ ర్యాంక్ సాధించిన గుడ్డిపోచగల్ల నిషాంత్ కుమార్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద క్రిష్ణ మాదిగ అభినందించారు. ఓయులోని ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగంలో ఎస్సీ వర్గీకరణతోనే తనకు సీట్ వచ్చిందని నిషాంత్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంద క్రిష్ణ మాదిగ ఆ స్టూడెంట్‌కు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

రెజ్లింగ్ పోటీల్లో తనిష్క్ యాదవ్‌కు పసిడి పతకం

జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్-19రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకం సాధించిన తనిష్క్ యాదవ్

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్-19 రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో జైభవాని వ్యాయామశాలకు చెందిన తనిష్క్ యాదవ్ పహిల్వాన్ పసిడి పతకం సాధించాడు. శనివారం నార్సింగిలో దానయ్య వ్యాయామశాలలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19.రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. శంషాబాద్‌లోని సక్సెస్ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న తనిష్క్ యాదవ్ ఈ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, విజేతగా నిలిచాడు. నిర్వాహకులు, అధికారులు అందరూ తనిష్క్‌ను అభినందించారు. ఈ నెల 21.వ,తేదీన తెలంగాణ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక చేశామని అధికారులు స్పష్టం చేశారు. తనిష్క్ రాష్ట్రస్థాయి పోటీలలో సైతం విజయం సాధించాలని తోటి పహిల్వాన్లు, కోచ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారి ఈశ్వర్, మల్ల యోధులు అంజన్న, బాబన్న, రాజ్ కుమార్, కొండల్, వీరేష్, రుద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవోపై హై కోర్టు స్టే ఇవ్వడం అన్యాయం

జెబిఎస్ వద్ద నిర్వహించిన బంద్‌లో ప్రసంగిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. బిసీ బంద్ పిలుపు మేరకు శనివారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్ వద్ద తెలపెట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 52 శాతం ఉన్న బిసీలను 42కు కుదించడం సరైంది కాదన్నారు. 50 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక ముఖ్య మంత్రి కూడా కాలేక పోయారన్నారు. మంత్రి వర్గంలో బిసీలకు సముచిత స్థానం లేదన్నారు. బిసీలు ఆర్థిక, రాజకీయంగా, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసీల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. దేశంలో బిసీలకు నిజాయితీగా రిజర్వేషన్లు కల్పించింది తమిళనాడు రాష్ట్రమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిసీ ఉద్యమ నేత నారగోని,బిజెపి సీనియర్ నాయకులు పిట్ల నాగేశ్ ముదిరాజ్, బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీ బస్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నేతలు గజ్జెల నాగేశ్, టీ.ఎన్,నర్సింహ్మ ముదిరాజ్ తదితరులు

బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు ఇటుక శ్రీకిషన్ మాదిగ తదితరులు

మూసాపేట్‌లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్‌పల్లి వై జంక్షన్ వరకు జరిగిన బంద్‌లో పాల్గొన్న బండి రమేష్

దుండిగల్ మున్సిపాలిటీలో పరిధిలో 42శాతం బీసీ రిజర్వేషన్ కొరకు మున్సిపల్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో పాల్గొన్న నాయకులు

ప్రగతినగర్ జరిగిన బంద్‌లో పాల్గొన్న నాయకులు

నార్సింగిలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు మల్లేష్, శంకరయ్య , శ్రీనివాసులు, ప్రకాశ్, బిక్షపతి, రాజు నాయక్, కేశవులు, కృష్ణ, రాజు

బీసీ బంద్‌లో పాల్గొన్న టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ ,పి.సాయిబాబా, నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్ తదితరులు

గుడిమల్కాపూర్‌లో తెలంగాణ బంద్‌లో పాల్గొన్న బిజెపి, ఎంఐఎం నేతలు

కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో పాల్గొన్న బైరి ప్రశాంత్ గౌడ్

మెహిదీపట్నం ఆర్టీసీ డిపో ముందు తెలంగాణ బంద్ లో పాల్గొన్న నాంపల్లి బిఆర్ఎస్ నేతలు

తెలంగాణ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలను టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు.

బీసీ బంద్‌లో బాగంగా షాపులను మూసివేయిస్తున్న జంటనగరాల మహేంద్ర మేదరి సంఘం గ్రేటర్ అధ్యక్షుడు రేషం మల్లేష్

కాంగ్రెస్ నాయకులు విశాల్ సుధాం,త్రికాల మనోజ్ కుమార్‌లు అన్నారు.బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్యారడైజ్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.

బీసీల బంద్‌కు మద్దతుగా డి వివేకానంద్‌నగర్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

బీసీ బంద్‌లో ప్రసంగిస్తున్న తెలంగాణ కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి

కాంగ్రెస్‌పార్టీ,బీసీ సంఘాల ఆద్వర్యంలో బంద్ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే ధ్యేయం

రాయదుర్గం ల్యాంకోహిల్స్‌లో హైడ్రామా...

-పోలీసు స్టిక్కర్ కారులో వచ్చి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి
-సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన
- పలువురి అరెస్టు
-మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారిపై ఆరోపణలు

గచ్చిబౌలి, అక్టోబరు 18 ప్రభాతవార్త

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాంకోహిల్స్‌లో హైడ్రామా చోటుచేసుకుంది. పోలీసు స్టిక్కర్ ఉన్న కారులో వచ్చిన ఓ విజిటర్‌ను పాస్ లేకుండా లోపలికి అనుమతించేందుకు నిరాకరించిన వ్యవహారం చిలికిచిలికి గాలివానగా మారింది. విజిటర్, సెక్యూరిటీ సిబ్బంది మధ్య వివాదం చోటుచేసుకొని తోపులాట జరుగడంతో ల్యాంకోహిల్స్‌లో ఉంటున్న వ్యక్తి తన అనుచరులతో వచ్చి సెక్యూరిటీ సిబ్బంది మీద దాడికి పాల్పడ్డాడు. ఓ వైపు రాయదుర్గం పోలీసులు ఈ విషయమై కేసు నమోదు చేసి 10మందికి నోటీసులు జారీ చేయడంతో పాటు మరో 5గురు పరారీలో ఉన్నట్లు నిర్ధారించారు. కాగా నిందితులను అరెస్టు చేయాలని ఆందోళన చేపట్టిన సెక్యూరిటీ సిబ్బంది మీద పరారీలో ఉన్న 5గురు మరోసారి దాడికి పాల్పడడంతో ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ వివాదంలో ఓ ఐపిఎస్ పేరు వినిపించం సంచలనంగా మారింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ల్యాంకోహిల్స్‌లోని బ్లాక్3 ఎల్‌హెచ్‌లో మహారాష్ట్ర క్యాడర్ ఐపిఎస్ అధికారి తల్లి అద్దెకు ఉంటుంది. వీరి ఫ్లాట్ పక్కనే ఉన్న ఫ్లాట్ నెంబరు 1703లో ఉండే మురళీ వద్దకు వెళ్లేందుకు వినాయకరెడ్డి అనే వ్యక్తి ఈనెల 15వ తేదీన వచ్చాడు. విజిటర్స్ లైన్‌లో కాకుండా రెసిడెంట్స్ లైన్‌లో రావడంతో పాస్ ఇచ్చేందుకు సెక్యూరిటీ సిబ్బంది నిరాకరించడంతో మురళీ కిందకు వచ్చాడు. సెక్యూరిటీ సిబ్బంది బాలక్రిష్ణతో మురళీ గొడవ పడగా, మురళిని బాలక్రిష్ణ నెట్టివేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన మురళీ బాలక్రిష్ణ మీద చెయి చేసుకోగా ఒకరి పై ఒకరు దాడి చేసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన మురళీ సాయంత్రం 7.30 గంటల ప్రాంతంలో తన అనుచరులు 15మందితో వచ్చి సెక్యూరిటీ సిబ్బంది బాలక్రిష్ణ, చందులపై దాడికి పాల్పడ్డాడు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దాడి చేసిన 10మందిని గుర్తించి నోటీసులు ఇచ్చి పంపగా, మరో 5గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు ఈ విషయమై సెక్యూరిటీ సిబ్బంది ల్యాంకోహిల్స్ గేటు ముందు ఆందోళన చేపట్టారు. పోలీసు మొబైల్ పార్టీ చేరుకొని నిందితుల మీద కేసు నమోదు చేసినట్లు తెలిపి ఆందోళన విరమింపజేశారు. అదే సమయంలో పరారీలో ఉన్న 5గురు నిందితులు ఓ పోలీసు స్టిక్కర్ ఉన్న వాహనంలో అక్కడికి చేరుకొని పోలీసులు చూస్తుండగానే సెక్యూరిటీ సిబ్బంది మీద మరోసారి దాడికి పాల్పడ్డారు. ఈ విషయాలు అక్కడి సిసి కెమెరాల్లో సైతం రికార్డు అయ్యాయి. దీంతో రాయదుర్గం పోలీసులు సదరు 5గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా మహారాష్ట్ర క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అండదండలతోనే నిందితులు చెలరేగి పోయారని, కేసును నీరుగార్చేందుకు పోలీసులపై ఒత్తిడి సైతం తీసుకువచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అరెస్టులు లేకుండా నోటీసులతో సరిపెట్టాలని పోలీసు ఉన్నతాధికారులను కోరినా సైబరాబాద్ పోలీసులు అందుకు నిరాకరించి నిందితులను అరెస్టు చేసినట్లు తెలుస్తుంది.

రంగస్థల ప్రావీణ్యుడు దుగ్గిరాల సోమేశ్వరరావు : డా. డిఎస్ఎన్.మూర్తి

నాంపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త :

సుప్రసిద్ధ రంగస్థల నటుడు, దర్శకుడు, సున్నిత మనస్కుడు, ఎన్టీఆర్ అవార్డు గ్రహీత, ఇంజనీరు దుగ్గిరాల సోమేశ్వరరావు గొప్ప రంగస్థల దిగ్గజం, బహుముఖ రంగస్థల ప్రావీణ్యుడని కేంద్రీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యుడు డా. డి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. సోమేశ్వరరావులో మంచి కవి, రచయిత, స్వరధాటి కూడా ఉందని కొనియాడారు. రసరంజని హైదరాబాద్, దుగ్గిరాల కుటుంబ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో సోమేశ్వరరావు 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎన్.మూర్తి, ఆత్మీయ అతిథులు అమరేంద్ర, డా. డి.విజయభాస్కర్, రసరంజని రామకోటేశ్వరరావు, నటరాజ్, మోహనసేనాపతి తదితరులతో కలిసి సోమేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా

పలువురు ప్రముఖులకు గౌరవ ఆత్మీయసత్కారం చేస్తున్న రమణాచారి, మూర్తి, ఎ.నరసింహారావు తదితర అతిథులు

మూర్తి రంగస్థల నాటక రచయిత, నటుడు జె.శశిమోహన్, రంగస్థల టీవి సినీనటి ఎ.నాగమణి, రాయప్రోలు భగవాన్‌లను ఘనంగా సత్కరించి ఆత్మీయ పురస్కారాల ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. చివరిగా మల్లీశ్వరి ఆర్ట్స్ హైదరాబాద్ వారిచే పి.భవాని ప్రసాద్ రచన, పోలిమెట్ల సుబ్బారావు దరకత్వంలో సందేశాత్మకంగా రూపొందిన నాటిక నువ్వోసగం-నేనోసగం అద్భుతంగా ప్రదర్శింపబడి వీక్షకుల ప్రశంసలందుకుంది.

సుప్రసిద్ధ గాయనీమణుల సమ్మిళితగాత్రం శారదాసాయి : ఛైర్మన్ రవికుమార్

రవీంద్రభారతి, అక్టోబరు 18 ప్రభాతవార్త : సుప్రసిద్ధ గాయనీమణులు సుశీల, జానకి, చిత్రల సమ్మిళితగాత్రం ప్రఖ్యాత నేపథ్య గాయని శారదాసాయి అని ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ మందలపు రవికుమార్ అభివర్ణించారు. ప్రార్థనాగీతానికి ప్రతీక గాయని శారదసాయి అన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆనందభైరవి సాంస్కృతిక, సాంఘిక సేవాసంస్థ ద్వారా సంగీతయాత్రను దిగ్విజయంగా సాగిస్తూ జాతీయ అంతర్జాతీయ వేదికలపై తన గానామృతాన్ని అందించడం ద్వారా తెలుగువారి వైభవ ప్రభావాలను విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శారదాసాయి సమర్పణ శ్రీనివాససాయి సమన్వయంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో అంబరాన్నంటిన తెలుగు, హిందీ సినీసంగీత విభావరి, పురస్కారాల ప్రదానోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం.రవికుమార్ సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ఉత్తమ సినీనేపథ్య గాయని మాళవిక, సందీప్, విశిష్ట అతిథులు కాకతీయ డైనాస్టి ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, యోగ గురు అరుణ, శ్రీనివాస్, గౌరవ అతిథులు ఎన్.సుందర రాజు ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దోనేపూడి చక్రవాణి

ప్రఖ్యాత గాయని మాళవికను ఘనంగా సత్కరిస్తున్న రవికుమార్, శ్రీనివాసరావు, చక్రపాణి, శారదాసాయి, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

తదితరులతో కలిసి వివిధరంగాలకు చెందిన ప్రముఖులు లోక వెంకట్రాంరెడ్డి, కె.వి.బ్రహ్మానందం, డా. జిబికె.రావు, డా. ఎం. వెంకటేశ్వరరావు, సరోజ, సిద్ధిరాములులను ఆనందభైరవి పురస్కారాలతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు శారదాసాయి నేతృత్వంలో ప్రముఖ వర్ధమాన గాయకులచే వీనులవిందుగా సాగిన తెలుగు, హిందీ సినీసంగీత విభావరి ఆహూతులను అలరించి తన్మయుల్ని చేసింది.

విద్యా, ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలి : చంద్రశేఖర్ గౌడ్

హైదరాబాద్,అక్టోబరు 18,ప్రభాతవార్త:

బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ బందుకు మద్దతుగా తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి జిల్లా కార్యాలయం లో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జ్ ధరించి విధులకు హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం భోజన విరామ సమయం లో ఉద్యోగులు వారి కార్యాలయం లో నిరసన తెలిపి నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జలసౌధ కార్యాలయంలో కోటి ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం లో నిరసన వ్యక్తం చేస్తూ బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించాలని విద్యా ఉద్యోగాలో కూడా రిజర్వేషన్ కల్పించాలని ప్రమోషన్ లో కూడా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉద్యోగులు నల్లబ్యాచులు ధరించి ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. ఈకార్యక్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రమా దేవి, అడ్వైజర్ సుంకర శ్రీనివాస్, తహశీల్దార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాక రమేష్ , జలమండలి బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ రాజు ,అ వైద్య ఆరోగ్యశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నారాయణ, కోశాధికారి జగన్మోహన్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, కె అనిల్ కుమార్ మొగురాల శ్రీనివాస్ యాదయ్య, ప్రభాకర్, రవికుమార్, మహేంద్రా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

భాగ్యలక్ష్మీ మందిరంలో దీపావళి మహోత్సవాలు

చార్మినార్,అక్టోబర్ 18 ప్రభాతవార్త :

చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో దీపావళి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం ట్రస్టీ శశికళ తెలిపారు.అక్టోబర్ నెల 20వ మందిరంలో దీపావళి పూజా కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలియజేశారు.సాయంత్రం శ్రీ భాగ్య లక్ష్మీ అమ్మవారి ఖజానా భక్తులకు పంపిణీ చేయనున్నామని శశికళ వెల్లడించారు. దీపావళి సందర్భంగా పటిష్టమైన భద్రతా ఎర్పాట్లుచేశామని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ రమేష్ తెలిపారు.దీపావళి సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని అందంగా అలంకరించారు

31 మంది.. 48 నామినేషన్లు

- మూడో సెట్ నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీతగోపీనాథ్
- జూబ్లీ ఉపఎన్నికల్లో సెంచరీ దాటిన నామినేషన్లు

జూబ్లీహిల్స్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు శనివారం అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నాటికి మొత్తం 63 మంది 79 నామినేషన్లు దాఖలు చేయగా శనివారం 31 మంది అభ్యర్థులు 48 నామినేషన్లను దాఖలు చేశారు. దీంతో మొత్తం నామినేషన్ల సంఖ్య 127 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వివేకానాందలతో కలిసి వచ్చి తన మూడో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లు వేసిన వారిలో నిరుద్యోగులు, ఆర్ఆర్ఆర్ బాధితులు, సామాజిక తెలంగాణ ఉద్యమకారులు ఉన్నారు. లోక్ తాంత్రిక్ జనతాదల్ పార్టీ నుండి అభినయ్ దర్శన్, తెలుగు రాజ్య అధికార సమతి నుండి మీసాల కృష్ణ, మజ్లిస్ ఇత్తెహాద్ మిలత్ పార్టీ నుండి తాహెర్ కమల్‌తోపాటు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో ఒకరు మినహా 14 మంది రెండో సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. బీజేపీ నుండి లంకల దీపక్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆయనకు సంబంధించిన తొలి నామినేషన్‌ను దాఖలు చేయగా, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్ రెడ్డి ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు.

నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తున్న మాగంటి సునీత. చిత్రంలో సుధీర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి

సల్మాన్ ఖుర్షీద్‌కు సద్భావన అవార్డు ప్రధానం

చార్మినార్,అక్టోబర్ 18 ప్రభాతవార్త :

రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చార్మినార్ వద్ద జరగనున్న కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి. సిడబ్ల్యుసి సభ్యులు సల్మాన్ ఖుర్షీద్ కు సద్భావన అవార్డును ప్రధానం చేయనున్నామని సమితి ప్రధాన కార్యదర్శులు జి.ఆనంద్, సయ్యద్ షా ముజాహిద్ హుస్సే నీలు తెలిపారు.ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరగనున్న కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీ పీసీసీ అధ్యక్షులు, ఎంఎల్ సి మహేష్ కుమార్ గౌడ్, తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారు తెలియజేశారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభకు అధ్యక్షత వహించనున్నారని వారు తెలిపారు.

మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌ల దుర్వినియోగంపై చర్యలు

సికింద్రాబాద్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: హైదరాబాద్ డీజీ డ్రగ్ కంట్రోలర్ షానవాజ్ కాసిం ఐపీఎస్ ఆదేశాల అనుసారం సికింద్రాబాద్ డగ్ ఇన్స్పెక్టర్ గోవింద్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సీతాఫల్‌మండి నామాలగుండులో అక్రమంగా నిల్వచేసి విక్రయించిన మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌ల నిల్వలను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఎం.నరేశ్ అనే మెడికల్ వ్యాపారి నుంచి గుండె ఉద్దీపన మందులు టెర్మిన్ ఇంజెక్షన్లు, టెర్మివా ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు.జిమ్‌లలో బాడీ బిల్డింగ్ దుర్వినియోగం కోసం ఈమందులను జిమ్‌కు వెళ్లేవారికి చట్టవిరుద్ధంగా విక్రయిస్తున్నారు.త్వరగా బాడీ బిల్డప్ చేసుకోవాలని అత్యాశతో ఈ మధ్యకాలంలో వీటి ఉపయోగం వల్ల మరణాల సంఖ్య పెరిగిందని అధికారులు తెలిపారు.

ఉత్తమ మోటివేషన్ స్పీకర్‌గా నిర్మలకు పురస్కారం

-అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి

కేశంపేట అక్టోబర్ 19ప్రభాతవార్త :
కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు నిర్మల ఇంపాక్ట్ జాతీయ ఉత్తమ ప్రేరణ ఉపన్యాసకురాలుగా.మోటివేషన్ స్పీకర్. శనివారం పుర స్కారం అందుకోవడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు స్థాపించిన సంస్థ ద్వారా ఆమె పదో తరగతి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేశారు. అంతేగాకుండా వ్యక్తిత్వ వికాసం, లక్ష్య నిర్దేశం, సమయ నిర్వహణ, జీవనోపాధి మార్గదర్శకత్వం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పురస్కారం వచ్చినట్లు నిర్మల తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ 241 బ్యాచ్ మెంటర్ సుదర్శన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి

కేశంపేట అక్టోబర్ 18 ప్రభాతవార్త
పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం భారతీయ జనతా పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రేకుల గ్రామంలో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాకుండా గ్రామంలోని పలు కాలనీలకు రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సిసి రోడ్లు, వీధి దీపాలు మంజూరు చేయాలని ఎంపీ అరుణమ్మ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆమె 2 లక్షల50 వేల రూపాయలను తొమ్మిది రేకుల గ్రామానికి వీధి దీపాల ఏర్పాటుకు మంజూరు చేశారని త్వరలోనే సిసి రోడ్డులకు, పలు అభివృద్ధి పనులకు ఎంపీ నిధుల ద్వారా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తిరుపతి తెలిపారు. వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన కల్వకోలు తిరుపతికి మరియు ఎంపీడీకే అరుణ కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శివకుమార్, బూత్ అధ్యక్షుడు యాదగిరి, సురేష్ చారి, చాకలి నారాయణ, వెంకటయ్య, శేఖర్, శ్రీను, సుమన్ రెడ్డి, జంగయ్య గౌడ్, వెంకటయ్య, యాదగిరి, రాజు,నరేష్, రామకృష్ణ, గ్రామంలోని బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లకు అన్ని పార్టీల సమిష్టి మద్దతు

కొత్తూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:
కొత్తూరులో బీసీ బంద్ పిలుపుమేరకు అన్ని పార్టీ ల నేతల ఐక్యంగా పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ క్రమంలో శనివారం కొత్తూరు మున్సిపాలిటీలో బీసీ బంద్ పిలుపు విజయవంతంగా కొనసాగింది. పట్టణంలోని దుకాణాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. బంద్‌లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, వామపక్ష పార్టీల నాయకులు, బీసీ సంఘాలు ఐక్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీ వర్గాల న్యాయ హక్కుల సాధన కోసం తక్షణమే రిజర్వేషన్ల పెంపుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బంద్ సందర్భంగా పట్టణమంతా శాంతియుతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య, సీనియర్ నేతలు ఈట గణేష్, దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, కె శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు జె సుదర్శన్ గౌడ్, దేవేందర్ ముదిరాజ్, మెండే కృష్ణయ్య, కే సురేందర్, చిలకామారి నరసింహ, ఆంజనేయులు గౌడ్, హసన్, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవి, కౌన్సిలర్లు మాదారం నరసింహా గౌడ్, కోస్గి శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అమడాపురం నరసింహ గౌడ్, నాగరాజు చారి, రణధీర్ గౌడ్, శేఖర్ గౌడ్, టిడిపి నేతలు గణేష్ గౌడ్, కడల శ్రీశైలం, గోపాల్ గౌడ్, బండి కృష్ణ, రవి నాయక్, శ్రీనివాస్ చారి, మరియు వివిధ పార్టీల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రూ.16 లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభం

మంచాల సెప్టెంబరు 18 ప్రభాతవార్త :
మంచాల మండలం దాదు పల్లి గ్రామంలో 16 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామంలోని బస్ స్టాప్ నుండి వెంకటేశ్వర తండా వెళ్లే రోడ్డు వరకు ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతోఈ నిధులు కోరిన వెంటనే మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల కూర్ల శేఖర్ గౌడ్,వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, మాజీ వార్డు మెంబర్ రాజు నాయక్, శేఖర్,జంగయ్య, జాటోతు రాజు, ఐలయ్య, రాజు,శ్రీశైలం,హీర్యా నాయక్ ,వేణు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం

ముషీరాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: నేడు లోయర్‌ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ 2025 ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం జరగనుందని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియన్ నేత ఎం.అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈమేరకు శనివారం ఆయన ఎన్టీఆర్ స్టేడియం వద్ద కొబ్బరికాయ కొట్టి, గోపూజ నిర్వహించారు. అనంతరం అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ యాదవ ప్రతిష్టాత్మక సదర్ సమ్మేళన్ రాజకీయ పార్టీలకు, కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా జరగుతుందని, ఈ సదర్ సమ్మేళనానికి అందరూ విచ్చేసి, జయప్రదం చేయవలసినదిగా కోరారు.

గుడిమల్కాపూర్ మార్కెట్ వ్యాపారులకు ట్రాఫిక్ పై అవగాహన

మెహిదీపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ లోని వ్యాపారులకు శనివారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తల్లారి మల్లేష్ ముదిరాజ్ అధ్యక్షతన ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ వెస్ట్ జోన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామదాస్, గోషామహల్ ట్రాఫిక్ ఏసిపి డి. ధనలక్ష్మి కుల్సంపుర ఇన్ స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ లు హాజరై మాట్లాడారు.. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ , పూల మార్కెట్, రిటైల్ మార్కెట్ లకు నిత్యం వేలాదిమంది రైతులు, కొనుగోలుదారులు, వ్యాపారులు వస్తుండడంతో మార్కెట్ పరిసరాలని నిత్యం రద్దీగా మారుతున్నాయని తెలిపారు. వేలాది మంది మార్కెట్ కు వస్తుండడంతో మార్కెట్ లతో పాటు మార్కెట్ రహదారి అంతా ట్రాఫిక్ మయంగా మారుతుందని, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలంటే ట్రాఫిక్ పోలీసులు సూచించిన విధంగా వాహనాలను నడపాలన్నారు. సరైన మార్గదర్శకాలతో వాహనాలు నడిపితే ట్రాఫిక్ సమస్యను నియంత్రించవచ్చు తెలిపారు. అదేవిధంగా మార్కెట్ లోని వ్యాపారులు కూడా ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. రైతులు సరుకు లతో మార్కెట్ కు వచ్చాక ఖాళీ అయిన వాహనాలని వెంటనే బయటికి పంపించి వేయాలని సూచించారు. కమిషన్

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్.

దారులు తమ వాహనాలను గుడి ప్రాంగణంలో పార్కింగ్ చేయాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... పండుగల సమయంలో గుడిమల్కాపూర్ మార్కెట్ లకు వేలాది మంది కొనుగోలుదారులు వస్తుండడంతో మార్కెట్‌లో ట్రా ఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు సిబ్బందిని కూడా అదనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. నిత్యం ట్రాఫిక్ పోలీసులకు అందుబాటులో ఉంటూ వారి సూచనలను తప్పకుండా అమలు చేస్తుండడంతోనే ట్రాఫిక్ సమస్య కొంతమేర పరిష్కరించడం జరుగుతుందన్నారు.సమావేశంలో మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్‌నాయక్,అధికారులు వ్యాపారులు పాల్గొన్నారు.

42శాతం రిజర్వేషన్ల కోసం బిసి సంఘాలకు ఎంఆర్‌పిఎస్ మద్దతు : మందకృష్ణమాదిగ

బేగంబజార్,అక్టోబర్ 18ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బిసిలకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మద్దతు ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ స్పష్టం చేశారు.సుప్రీంకోర్టులో బిసి రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు చెల్లవు అని తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బిసి సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ పిలుపు మేరకు శనివారం మహాత్మాగాంధీబస్ స్టేషన్‌లో నిర్వహించిన బంద్‌లోమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ,టిపిసిసి అధ్యక్షులుమహేష్‌కుమార్‌గౌడ్,బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ శాసనసభ్యులు శ్రీశైలంగౌడ్, చంద్రమోహన్ యాదవ్, వందలాది మంది బిసి సంఘాల నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కోసం బిసి సంఘాలు చేపట్టిన పోరుబాట సాధించే వరకు పోరాటం చేస్తామన్నారు.మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లోబస్సులు రాకపోకలు సాగించలేదు.ప్లాట్ ఫారాలపై బస్సులు నిలిచిపోయాయి.ముందు జాగ్రత్త చర్యగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఈస్ట్‌జోన్ డిసిపి బాల స్వామి ఆధ్వర్యంలోసుల్తాన్‌బజార్ ఎసిపి ఎం.మట్టయ్య పర్యవేక్షణలో అప్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవి తన సిబ్బందితో పోలీసు బందో చేపట్టారు.మధ్యాహ్నం తరువాత రహదారులపై బస్సులను నడిపించారు.మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి సాయంత్రం బస్సుల రాకపోకలను ప్రారంభించారు.

7నెలలవుతున్న కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందికి జీతాలు లేవు

ధర్నాలో పాల్గొన్న ఏ.ఐ.టియూసి నాయకులు,కాంట్రాక్ట్ నర్సింగ్ కార్మికులు

అప్జల్‌గంజ్,అక్టోబర్ 18ప్రభాతవార్త:
గత ఏడు నెలలుగా కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడం సిగ్గు చేటు అని ఏ.ఐ.టి.యూసి నాయకులు ఎం.డి యూసుఫ్,ఎం. నరసింహులు విమర్శించారు.శనివారం కోఠిలోని డిఎంఈ పరిధిలోని టిమ్స్ ఆసుపత్రి ద్వారా నియమితులైన కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈసంవత్సరం ఏప్రిల్ నుండి సుమారుగా జీతాలు రావటంలేదన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులను నిర్వహిస్తున్న నర్సింగ్‌కు జీతాలు ఇవ్వకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అనేక సార్లుడి.ఎం.ఇకి వినతిపత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.జీతాలు లేకపోవడం మూలంగా వారి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్నారు.అప్పులు ఎంత వరకు ఇస్తారనిప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఏడు నెలల నుంచి అధికారులు ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలో తీవ్రనిర్లక్ష్యాన్ని వహించడం క్షమించరాని నేరమన్నారు.అకాడమి డి.ఎం.ఇ డాక్టర్ కె.శివరాం ప్రసాద్‌ను కలిసి కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది సమస్యలను విన్నవించినట్లు తెలిపారు.వారు స్పందిస్తూ వీలైనంత తొందరగా జీతాలు చెల్లించేందుకుగాను ప్రయత్నిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి హైదరాబాద్ జిల్లా ఉప కార్యదర్శి బి. కిషన్,నర్సింగ్,మహిళా నాయకురాలు రజిత,స్వాతి,వి జయలక్ష్మి,స్వప్న,మేఘమాల,సంగీత,సౌందర్య పాల్గొన్నారు.

మహిళా కార్పొరేటర్‌తో అసభ్య ప్రవర్తన

- బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

జూబ్లీహిల్స్, అక్టోబరు 18, ప్రభాతవార్తః
పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్పొరేటర్‌తో ఒక కాంగ్రెస్ నేత అసభ్యం గా ప్రవర్తించిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. ఖైరతాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు సంబధించి శనివారం బంజారాహిల్స్‌లోని లేక్‌వ్యూ బంజారా ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ పరిశీలకుడు శక్తిసిన్హ్ గోయల్, డీసీసీ అధ్యక్షుడు రోహి ణ్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మితోపాటు సోమాజీగూడ కార్పొరేటర్ వనం సంగీతతయాదవ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మిరమణగౌడ్, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్ తదిత రులు హాజరయ్యారు. శక్తి సిన్హ్ గోయల్‌తో సవవేశమయ్యేందుకు వీరంతా ఆయన గది బయట నిలబడి ఉన్నారు. అదే సమయంలో సమావేశానికి హాజరైన పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ వనం సంగీతయాదవ్‌ను చేయి పెట్టి నెట్టివేయడమే కాకుండా అసభ్య పదజాలాన్ని ఉపయోగించాడు. అంతటితో ఆగకుండా అసభ్యంగా తాకడమే కాకుండా అక్కడే ఉన్న భారతీనాయక్, మహాలక్ష్మితో సైతం అలానే ప్రవర్తించాడు. 'పోవే బయట కు' అంటూ దురుసుగా ప్రవర్తించాడు. గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌పై చర్యలు తీసుకో వాలంటూ వనం సంగీతయాదవ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బసిల రిజర్వేషన్‌లపై బజెపి ఎందుకు అడ్డుపడుతున్నది

సైఫాబాద్, అక్టోబరు 18 ప్రభాతవార్త:
రాష్ట్రంలో బలహీన వర్గాలైన బిసిలకు రాజ్యాధికారం లభించేంతవరకు ఉద్యమి స్తామని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యు) వ్యవస్థాపక అధ్యక్షుడు బద్రమోని పురుషోత్తం చెప్పారు. శనివారం బిసి జెఎసి ఆధ్వ ర్యంలో రాష్ర వ్యాప్త బంద్‌లో భాగంగా పలు పార్టీలు బషీర్‌బాగ్ నుం చి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించాయి. పలు పార్టీల నాయకులు అసోం లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి బిజెపి ప్రాధాన్యం

-డివిజన్ పార్టీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్

అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని రామ్‌నగర్ గుండలోని భానోదయ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో వీధిలైట్ల పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్న డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్

చిక్కడపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిజెపి ముందుంటుందని స్థానిక డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ అన్నారు. ఇందులో భాగంగా శనివారం డివిజన్ పరిధిలోని రామ్‌నగర్ గుండలోని భానోదయ అపార్ట్‌మెంట్ నివాసి సంపత్ వినతిమేరకు సిపిడిసిఎల్ అధికారులకు వెంటనే పిలిపించి గత కొన్ని రోజులుగా వెలగని వీధిలైట్లను పునరుద్ధరింపచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలు కూడా ఎటువంటి ఫిర్యాదులున్నా తమకు వివరిస్తే వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త
మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీడిమెట్లలో ఖోఖో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి ఐ.విజయ కుమారి విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా స్ఫూరితో ఆడి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీక కిష్టయ్య, ఎంఈఓ జెమిని కుమారి, కొంపల్లి ఎంఈఓ కృష్ణ, డైస్రో హైదరాబాద్ సుధాకర్, మోదరన్ ఇండియా ఇంజనీర్స్ మోహన్, క్రాంతి కిరణ్, మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, కుత్బుల్లాపూర్ జోనల్ సెక్రెటరీ అరుణ జ్యోతి, వివిధ జోనల్ సెక్రెటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

మంచాలలో బిసి బంద్ విజయవంతం

రోడ్డు బైఠాయించి నిరసన తెలుపున్న నాయకులు

మంచాల సెప్టెంబరు 18 ప్రభాతవార్త
మంచాల గ్రామంలో రాజకీయాలకు అతీతంగాశ నివారం తలపెట్టిన 42 రిజర్వేషన్ అమలుకు బీసీబంద్ గ్రామంలో వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు బంద్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాలే జంగయ్య, ఏరూకొండ రాములు, అశ్వాల బాలరాజ్, ద ఆంజనేయులు,కృష్ణ,ముత్యాలు,పాండు,చారి, శ్రీశైలం, నరేష్ గౌడ్,రాము, మైసయ్య,క్రాంతికుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో నిరసన

మంచాల మండలం జాపాల్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బీసీ 42 రిజర్వేషన్ అమలు చేయాలని గ్రామములో ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలొ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పుడుతల నాగరాజు నాయకులు భక్న చంద్రకాంత్ ,బియ్యని సతీష్, భక్న సోమేష్, సీనియర్ నాయకులు బీసీ యాదవ సంఘం అధ్యక్షులు మంథని పకీరా రైతు సమన్వయ కమిటీ సభ్యులు వట్టి జంగయ్య, అన్నారం యాదయ్య, మంథని మల్లయ్య, అశ్వల వెంకటేష్, మంచాల రాజు, యట యాదయ్య, రఘుపతి ,యట రాజు, సుదర్శన్, నోముల మహేష్, జంగయ్య,యాదయ్య, రామచంద్రి పాల్గొన్నారు.

ప్రజల ఆశయాలను నెరవేరుస్తాం : నవీన్ యాదవ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :
ప్రజల ఆశయాలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్‌యాదవ్ అన్నారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని వెంగళ్‌రావునగర్ డివిజన్ మధు రానగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు.

బిసిబిల్లుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి

-మంత్రి వాకిటి శ్రీహరి

చిక్కడిపల్లి అక్టోబరు18,ప్రభాతవార్త :
బిసి రిజర్వేషన్ ల అమలు విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరక్ష్యంగ్ల వ్యవహరిస్తోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. బీసీ బంద్ పిలుపులో భాగంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ముషీరాబాద్ డిపో వద్ద రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా జరిగిన ధర్నాలో మంత్రి వాకిటి శ్రీహరి బీసీ బంద్ లో ఈ ధర్నాలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు అమలు విషయంలో ఒకడుగు ముందుకేసి జిఓ జారీ చేసి బిసి పట్ల తమకున్న బాధ్యతను నెరవేర్చిందని, కానీ కొంత మంది కుట్రల ఫలితంగా కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. . బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చే కమిటీ మెంట్ తమకు

ఆర్టీసి ముషీరాబాద్ డిపో వద్ద ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్, స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

ఉందన్నారు. అధికారంలో ఉండి కూడా బంద్ లో పాల్గొన్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాల పక్షాన ఉంటుందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ పై బీఆర్ ఎస్ అనవసర ఆరోపణలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ముగ్గురు బీసీ మంత్రులు ఉన్నా కూడా 50 శాతం రిజర్వేషన్లు చాలని ఎన్నికలకు పోయిన మీరా తమ గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు తమపై ఆబండాలు వేసి పబ్బం గడుపుతున్నారని ఫైర్ అయ్యారు. ఎవ్వరు ఎన్ని ఆరోపణలు చేసినా.. అసత్య ప్రచారాలు చేసినా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చి తీరుతమన్నారు మంత్రి స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, బింగి సాయి కీర్త్ (బాబ్జి) , మారిశెట్టి నరసింగ రావు, అనీల్‌యాదవ్, గుర్రం శంకర్, అభిషేక్ కెన్నడీ, సురేష్ యాదవ్, వెంకట్, కర్ణాకర్ పెద్ద సంఖ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్‌ను ఢీ కొన్న కంటైనర్ వాహనం

-రెండుగా చీలిపోయి వస్తువులన్నీ నేల పాలు

-అక్కడే ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

-సూచిక బోర్డులు లేకపోవడంతోనే ప్రమాదాలు

పీ అండ్ టీ ఫ్లై ఓవర్ ను ఢీ కొట్టిన గూడ్స్ వాహనం.

బేగంపేట అక్టోబరు 18,ప్రభాతవార్త
అధికారులు నిర్లక్ష్యం మరో ప్రమాదానికి కారణమైంది. బేగంపేట ప్రకాశంనగర్ (పీఅండ్‌టీఫ్లైఓవర్) వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.తాజాగా హర్యానా నుంచి మధురై వైపు ప్రయాణిస్తున్న కంటైనర్ లారీ శనివారం ఉదయం గం 6ల సమయంలో బేగంపేట ప్రకాశంనగర్ (పీ అండ్ టీ) ఫ్లై ఓవర్ పిల్లర్‌ను వేగంగా ఢీకొంది.దీంతో కంటైనర్ లారీ పైకప్పు సగం పైగా లేచిపోయింది.దీంతో వాహనం లోని వస్తువులన్నీ కింద పడిపోయాయి.అయితే ప్రమాదం జరిగిన సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది.కొంత సమయం వాహనం అక్కడే ఉండిపోవడంతో ట్రాఫిక్ కు స్వల్పంగా అంతరాయం కల్గింది.వెంటనే జేసీబీ సహాయంతో వాహనాన్ని అక్కడి నుంచి తొలగించడంతో ట్రాఫిక్ యధావిధిగా సాగింది.ఇదే ప్రాంతంలో అమీర్‌పేట,పంజాగుట్టల నుంచి వచ్చే వాహనాలు యూటర్న్ తీసుకునే ప్రాంతం కావడంతో కొంత అసౌకర్యంగా మారింది.ప్రతిసారీ ఇదే ప్రాంతంలో రెండూ వైపులా ప్రమాదాలు జరుగుతున్నా వాహనదారులను అప్రమత్తం చేయడంలో అధికారులు వైఫల్యం చెందారు అ

నల్లపోచమ్మను దర్శించుకున్న కార్పొరేటర్ జగన్

మనూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

మండలపరిధిలోని బోరంచగ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ ఆలయాన్ని శుక్రవారం జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కోలుకుల జగన్ నాయకులు విఠల్‌ముదిరాజ్, సాయిలుయాదవ్, మల్లేష్, సంపత్‌రెడ్డి, గుడిమే హన్మంతులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కార్పొరేటర్ మిత్రబృందానికి అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతంపలికి ఆలయంలో వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పురాతన ఆలయాల పరిరక్షణకు కృషిచేయాలి

పీఠాధిపతులను సత్కరిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా..ఆలయాల పరిరక్షణకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, విశ్వమానవ ధర్మప్రచారం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమపీఠాధిపతులు 1008 వైరాగ్యశిఖామణి అవధూత గిరిమహారాజ్, మహామండలేశ్వర్ 1008 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానంద గిరిమహారాజ్ తెలిపారు. శనివారం తెలంగాణరాష్ట్రంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానాన్ని వారు సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు, వేద పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాల నడుమ ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. పీఠాధిపతుల రాక సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లుచేశారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగాసత్కరించారు. కార్యక్రమంలో దేవాలయ అధికారులు, ప్రధాన అర్చకులు, అర్చకులు బుద్ధి శ్రీనివాస్, మహాదేవుని మల్లికార్జున్, మల్లయ్యస్వామి, సూర్యకుమార్, చిన్న మల్లికార్జున్, రవికుమార్, భాస్కర్, వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, లక్ష్మీరాజ్యం, విజయ్‌కుమార్, కొండ శ్రీనివాస్, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

ఊరిస్తున్న ప్రభుత్వాలు.. తన్నుకు పోతున్న ప్రైవేటు వ్యాపారస్థులు

-సోయాబీన్ ధరలు లేక అల్లాడుతున్న రైతులు

కంగ్టి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

కంగ్టి మండలంలోని ఆయాగ్రామాలలో సుమారు 6500ఎకరాల్లో సోయాబీన్ పంటను రైతులు సాగుచేశారు. మండలంలోని నేలలు (భూమి) సోయాబీన్ పంటకు మాత్రమే అనుకూలంగా ఉందని, ఇదితప్ప వేరే మార్గంలేదని రైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం నిర్దేశిత ధర రూ. 5300కు కొనుగోలుచేస్తుందని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు నిరాశచెందుతున్నారు. ఆరుగాలం శ్రమించిన పంటకు సరైన ధర ప్రయివేట్ వ్యాపారస్థులు రూ. 3000నుండి రూ.4000వరకు మాత్రమే కొనుగోలుచేస్తున్నారని వాపోతున్నారు. మాబతుకులు మారేదెప్పుడని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాదిలో అధికవర్షాలు కురవడంవల్ల పంట దెబ్బతిని దిగుబడి ఆశించినంత రాలేదని దిగాలుచెందారు. పంటలు కోతకొచ్చి రెండు వారాలయింది. కొందరు పంటరాశులు కూడా చేశారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతుధర మార్కెట్ కొనుగోలు కేంద్రం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. అలాగే కంగ్టిలో మార్కెట్‌యార్డు గిడ్డంగి గోదాం కోట్లు వెచ్చించి నిర్మించారు. కానీ ఇక్కడి రైతులకు ఏమాత్రం ఉపయోగానికి నోచుకోకుండా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదనతో తెలిపారు. అందుబాటులో మార్కెట్ గోదాం ఉండి కూడా ఇతరత్రా మండలంలోని మార్కెట్ సుమారు 60 కిలోమీటర్లు దూరాన్నివెళ్లి అమ్మిన సంఘటనలు ఉన్నాయని నిరాశ చెందుతున్నారు, ప్రభుత్వం స్పందించి, రైతులకు అందుబాటులో కంగ్టిలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు.

కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ తప్పనిసరి

-రైతులతో మండల వ్యవసాయ అధికారి రాజేష్

అల్లాదుర్గం, అక్టోబరు 18, ప్రభతవార్త:

పత్తి పంటను సాగు చేసిన రైతులు తమ పత్తి పంటను అమ్ముకునేందుకు సిసిఐ మద్దతు ధర పొందేందుకు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సిన ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రాజేష్‌కుమార్ మండలరైతులకు సూచించారు. పత్తిపంటను సాగుచేసిన ప్రతి రైతు తమ ఫోన్‌లో కపాస్ కిసాన్‌యాప్‌ను డైన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. యాప్‌లో స్లాట్‌ను బుక్‌చేసుకుంటేనే తమపత్తిని అమ్ముకునే వీలు ఉంటుందన్నారు. తమ క్లస్టర్ ఏఈఓ వద్ద ఇంతవరకు వ్యవసాయశాఖలో రిజిస్టర్ అయిన ఫోన్ నంబరు మారితే కొత్త నంబరును మార్చుకోవాలని, విధిగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి నవీన్‌కుమార్, రెడ్డిపల్లిగ్రామ రైతులు పాల్గొన్నారు.

పుల్‌కల్‌లో బిసి బంద్ సంపూర్ణం

అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం అందచేస్తున్న బిసిసంఘం నాయకులు

పుల్‌కల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర బిసి జేఎసి పిలుపు మేరకు శనివారం మండల కేంద్రమైన పుల్‌కల్‌లో మండల బిసి సంఘం అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. మనమెంతో మన కంత నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాధన ఉద్యమస్ఫూర్తితో బిసిలు పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో బిసిసంఘం నాయకులు బోయిని శ్రీనివాస్, ఆత్మకూర్ రవీందర్, ఇందూరి మోహన్,హరీష్, మహిపాల్, రాజారామ్, కిరణ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల అమలుకై అఖిలపక్షం బంద్...

ర్యాలీ దృశ్యం

పాపన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో అఖిలపక్ష నాయకులు పలు వ్యాపార సంస్థలను మూసి వేయించారు. అధికారపార్టీ నాయకులతోపాటు టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మూకుమ్మడిగా ర్యాలీనిర్వహిస్తూ గ్రామ ప్రధానరహదారి నుండి బయలుదేరి వీధుల గుండా నినాదాలు చేస్తూ దుకాణాలను మూసి వేయించారు. వివిధ పార్టీలకు సంబంధించిన బిసినాయకులు మాత్రమే బందులో పాల్గొనడం కొసమెరుపు. అనంతరం తవహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతాచర్యలు చేపట్టారు.

విజయవంతంగా ముగిసిన బిసి జెఎసి బంద్

భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నేతలు

వెల్దుర్తిలో బిసిబంద్‌లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్‌లో బైక్ ర్యాలీ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

బిసి రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బిసి జెఎసి ఇచ్చిన బంద్ పిలుపు లోభాగంగా బంద్ విజయవంతంగా ముగిసింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ పట్టణాలలో అన్ని రాజకీయపార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా, ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివచ్చి బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌తో జిల్లాలోని ప్రధాన పట్టణాలలో, మండలకేంద్రాలలో జనజీవనం స్తంభించిపోయింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్,హుస్నాబాద్, దుబ్బాక ఆర్టీసిడిపోల ఎదుట అన్నిపార్టీలనాయకులు పెద్దయెత్తున తరలివచ్చి బైటాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఆర్టీసిబస్సులు నిలిచిపోవడంతో బస్టాండ్లు నిర్మానుష్యంగా మారిపోవడంతోపాటు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, దుకాణాలను, విద్యాసంస్థలు స్వచ్ఛందంగామూసి బంద్‌లోపాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట పట్టణంలో బిసి జెఎసి ఇచ్చిన బంద్ విజయవంతంగా ముగిసింది. అన్నిపార్టీల నాయకులు, బిసిసంఘాలనేతలు, ఎమ్మార్పీఎస్‌నాయకులు ఆర్టీసిడిపో ఎదుట బైటాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అనంతరం పాత బస్టాండు సమీపంలో బంద్ ఫర్ జస్టిస్ పేరిట నిరసన వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...

బిసి జెఎసి ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి బైక్ ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమంలో పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాదగిరి, రాజనర్సు, గుండు భూపేష్, మంద పవన్, మామిడ్ల అయిలయ్య, వర్మ, శ్రీహరియాదవ్ పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో...

జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

శనివారం జహీరాబాద్ పట్టణంలోబిసి సంఘాల జెఎసి నాయకుల ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా ముగిసింది. బంద్‌లో అన్నిరాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపైగల అంబేద్కర్‌విగ్రహానికి బిసిసంఘంనాయకులు వినతి పత్రం అందచేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని మెమోరాండం అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మండల అధ్యక్షులు నర్సింలు, ఝరాసంగం మండల అధ్యక్షులు వెంకటేశం పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలంలో...

వెల్దుర్తి అక్టోబరు 18, ప్రభాతవార్త:

ఉమ్మడి వెల్దుర్తి మండలంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా ముగిసింది. ఉదయం నుండి వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. టిఆర్ఎస్ మండల పార్టీ నేతలు ప్రధాన రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ హెచ్ 1:ధర్నాలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు

హత్నూరలో...

హత్నూర, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్రబంద్‌లోభాగంగా హత్నూర మండలంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగాముగిసింది. మండలంలోని వివిధ గ్రామాలకుచెందిన రాజకీయ, వివిధసంఘాల నాయకులు దౌల్తాబాద్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించి తమ నిరసనను తెలిపి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హత్నూర పోలీసులు అవసరమైన ముందస్తుచర్యలు తీసుకున్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

నర్సాపూర్‌లో బిసి బంద్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ బందు ప్రశాంతంగా జరగక పట్టణంలోని వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీసీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు వేరువేరుగా బంద్‌లో పాల్గొని బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిసి ఐక్యవేదిక కన్వీనర్ దిగంబర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపార సంస్థలనుమూసివేయించారు. ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడ్డి, తదదితరులు, దుర్గాప్పగారి అశోక్‌గౌడ్‌తోపాటు సత్యంగౌడ్, పంబలబిక్షపతి, భోగశేఖర్, రింగులప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ఏది...!?

-ఒక్కరోజుకే పెచ్చుల్లా ఊడిపోతున్న రామవరం టు హుస్నాబాద్ రోడ్డు

-కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల డిమాండ్

పెచ్చుల్లా లేచిన రోడ్డును పరిశీలిస్తున్న వీరాచారి

అక్కన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రామవరం నుండి హుస్నాబాద్ వరకు ఇటీవల మంజూరైన డబుల్ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత పాటించడం లేదని బిజెపి సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి ఆరోపించారు. శనివారం రోడ్డు పనులను గౌరవెల్లి గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం వేసిన రోడ్డుపనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతపాటించక పోవడంతో వేసినరోడ్డు పెచ్చుల్లా లేచి ఉండడాన్ని సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామవరం నుండి హుస్నాబాద్ వరకు ఉన్న గ్రామాల చిరకాల వాంఛ అయిన ఈ డబుల్ రోడ్డు పనులను హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించారని మొత్తం 18 కిలోమీటర్ల రోడ్డు పని జరుగుతుండగా అందులో గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబందించిన కాంట్రాక్టర్ దాదాపు ఆరు, ఏడు కిలోమీటర్ల రోడ్డు నాణ్యతతోనే పోశారని అయితే మిగతారోడ్డు పనుల కాంట్రాక్టు దక్కించుకున్న ప్రస్తుత కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు రోడ్డుపనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్థులు, పార్టీశ్రేణులతో ఆర్అండ్‌బి కార్యాలయాన్ని

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

-జిల్లా మహిళా సంక్షేమ అధికారి, జాగృతి కమిటీ మెంబర్ హేమభార్గవి

నర్సాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

మహిళలు సామాజికపరంగా ఆర్థిక పరంగా అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లామహిళా సంక్షేమ అధికారి, జాగృతికమిటీ మెంబర్ హేమభార్గవి, మండల్ లీగల్‌సర్వీస్ లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ స్వరూపరాణిలు పేర్కొన్నారు. జాతీయ రాష్ట్ర మెదక్ జిల్లా న్యాయసేవ అధికారసంస్థ నర్సాపూర్ మండల్ లీగల్‌సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమంతపూర్‌లో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా సంక్షేమ అధికారి జాగృతి కమిటీ మెంబర్ హేమభార్గవి, మండల్ లీగల్ సర్వీస్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ స్వరూపరాణిలు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ కోఆర్డినేటర్ సంతోష, రమేష్, పారామెడికల్ సఖి లక్ష్మీ , మెప్మా ఆర్పీలు, డ్వాక్రా సభ్యులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో ప్రశాంతంగా కొనసాగిన బంద్

-ఆర్టీసీ బస్సును అడ్డుకున్న నాయకులు

చౌరస్తాలో టైర్లకు నిప్పంటించి నిరసన తెలుపుతున్న నాయకులు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

హుస్నాబాద్‌లో బిసిసంఘాల ఆధ్వర్యంలో శనివారం బంద్ ప్రశాంతంగా కొనసాగింది. బంద్ నేపథ్యంలో హనుమకొండ నుండి హుస్నాబాద్ మీదుగా సంగారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సును బిసి సంఘాల నాయకులు అడ్డుకొని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసుల జోక్యంతో బస్సును వదిలిపెట్టారు. హుస్నాబాద్ డిపో బస్సులు బయటికిరాకుండా బస్ డిపో ఎదుట నాయకులు నిరసనతెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టైర్‌కునిప్పటించి, దుకాణాలను తెరుచుకోనీయకుండా షెట్టర్లను మూయించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణచేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బిసి సంఘాల నిరసనలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిసి బంద్

జహీరాబాద్‌లో డిపోకు పరిమితమైన ఆర్టీసి బస్సులు

జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓను హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని అతిథిగృహం నుంచి ర్యాలీగా బయలుదేరి జాతీయ రహదారి గుండా తిరుగాడుతూ వ్యాపార సముదాయాలను మూయిస్తూ బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బంద్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేసిన హామి మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు రిజర్వేషన్ల అమలుకు శాసనసభలో అన్నిపార్టీలతో తీర్మానం చేయించి గవర్నర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి పంపినా గవర్నర్, కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూలపవనాలు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బిసి నాయకులు ఎంజి రాములుయాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖండెం నర్సింలు, యూత్‌కాంగ్రెస్ జిల్లాకన్వీనర్ నరేష్‌గౌడ్,మాజీ వైస్ చైర్మన్ ఎండి ఖాజామియా, మాజీ కౌన్సిలర్లు బెజుగం సతీష్,రాజశేఖర్, నాయకులుగౌని శివకుమార్,మోహిజ్ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని దుకాణాలు

-మెదక్ పట్టణంలో బంద్ సంపూర్ణం

బోసిపోయిన రోడ్లు

మెదక్ టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

బిసి సంఘాల అధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రబంద్ మెదక్ పట్టణంలో కొనసాగుతోంది. తెల్లవారుజామున నాలుగుగంటలనుంచి బిసి సంఘాల నేతలు రోడ్డెక్కారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సుడిపో ఎదుట బైఠాయించి, బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెట్రోల్ బంకులు, ప్రైవేట్ విద్యాసంస్థలు, కూరగాయల మార్కెట్‌సైతం స్వచ్ఛందంగా మూసివేసి, బంద్‌కు సహకరిస్తున్నారు. బిసి నాయకులు మాట్లాడుతూ బిసి జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు పార్టీలకతీతంగా పోరాడతామన్నారు. బిసిల రిజర్వేషన్ కోసం దశాబ్దాలుగా పోరాటాలుచేస్తున్నామన్నారు. ఇప్పటికైనా రిజర్వేషన్లు కల్పించాలని, లేనియెడల భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి కూడా వెనకాడబోమన్నారు. బంద్ కొనసాగుతుండటంతో పట్టణం నిర్మానుష్యంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నేతలు, ఉద్యోగ సంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో బిసి బంద్ ప్రశాంతం

సిర్గాపూర్‌లో బిసి బంద్‌లో పాల్గొన్న బిసి సంఘం నాయకులు

సిర్గాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో శనివారి బిసి బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా ముగిసింది. గ్రామాల్లోని వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థలన బంద్ చేసి బిసి బంద్‌కు మద్దతు పలికారు. బంద్ కార్యక్రమం బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ఆధ్యక్షులు కిరణ్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో కొనసాగింది.

బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిలు రెండూ వ్యతిరేకమే!

జోగిపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని బిసిలను మోసంచేసే కుట్రలోభాగంగానే కాంగ్రెస్‌ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు అంటూ చట్టబద్ధతలేని జివోను తీసుకొచ్చిందని మాజీ జడ్పివిప్ నారాయణ, సీనియర్ బిఆర్స్ నాయకులు లింగాగౌడ్‌లు ఆరోపించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లకోసం రాష్ట్రవ్యాప్తంగా శనివవారం చేపట్టిన బంద్ జోగిపేటలో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టనంలో ర్యాలీ నిర్వహించి, బంద్‌కు సహకరించాలని కోరారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసిల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధిలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసిలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం పొందిన బిసి రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద ఆమోదించకపోవటం శోచనీయం అన్నారు. ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం బిసి రిజర్వేషన్లకోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డి.బి.నాగభూషణం, చాపల వెంకటేశం, నాగరత్నంగౌడ్, బీర్ల శంకర్, మహేష్ యాదవ్, ఖాజాపాష పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో బిసి బంద్ ప్రశాంతం

-స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బిసిల పట్టు

-డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు



బంద్ సందర్భంగా కాంగ్రెస్ చేపట్టిన దీక్షలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 18, ప్రభాతవార్త: స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో శనివారం చేపట్టిన బంద్ సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. బిసి సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు జిల్లావ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజారవాణావ్యవస్థ పూర్తిగానిలిచిపోగా, వ్యాపార, వాణిజ్యకార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ తాత్కాలికంగా మూసివేశారు. బంద్‌లో భాగంగా బిసి సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున నుంచే ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో బస్సులు డిపోలనుంచి బయటకు రాలేదు. బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లాకేంద్రమైన సంగారెడ్డిలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ బిఆర్ఎస్‌తోపాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో జిల్లాలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవ